# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 488 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్,మంగళవారం.14.10.2025 పేజీలు :6 వెల : రూ.4



**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**





# ఖమ్మంమెట్టు...సామాజికంగా,రాజకీయంగా తెలంగాణ ఉద్యమ నాంది ప్రస్థానం లో తనదంటూ ఒక ప్రత్యేకతను కలిగినది మా ఖమ్మం నగరం...

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఉద్యమాల గుమ్మం .ఖమ్మంగా పేరొందిన ఖమ్మం జిల్లాకు ప్రత్యేకత ఉంది. తెలంగాణాలో చారిత్రకంగా ప్రాముఖ్యం కలిగిన జిల్లాల్లో ఖమ్మం ఒకటి. విప్లవ పోరాటాలకు, ఉద్యమాలకు, రాజకీయ చైతన్యానికి ప్రతీక. ఖమ్మం పట్టణంలో నరసింహా స్వామి కొలువై ఉండడం వల్ల కాలక్రమేణా అది స్థంభ శిఖరిగాను ఆపై స్థంబాద్రిగా పిలువబడినట్లు చరిత్రకారులు చెబుతుంటారు

ఖమ్మం ఖిల్లా (950AD)

వెయ్యేళ్ల ఘన చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లా... ఎన్నో సజీవ సాక్ష్యాలకు ఆధారంగా నిలుస్తోంది. కాకతీయుల రెండో రాజధానిగా వెలుగొందింది. రాచరిక వైభవానికి ప్రతీక ఖమ్మం ఖిల్లా. ఇందుకు సాక్షాలుగా ఎన్నో ఆనవాళ్లు కనిపిస్తాయి. ఈ కోటపై కనిపించే శాసనాలు, రాతి కట్టడాలు, బురుజులు, ఫిరంగులతో పాటు అన్ని కాలాల్లోనూ పుష్కలంగా నీరుండే కోనేరు వంటివన్నీ వాటి సుదీర్ఘ చారిత్రక రాచరిక వైభవానికి సజీవ సాక్ష్యాలే.ఖమ్మం 300 ఏళ్లపాటు రెడ్డి వంశీయుల పాలనలో ఉంది. తర్వాత ఈ ప్రాంతాన్ని వెలమరాజులు చేజిక్కించుకున్నారు. అనంతరం నందవాణి, కాళ్లూరు, గుడ్లూరు వంశాల చేతుల్లోకి వెళ్లిపోయింది. 1531లో సుల్తాన్ కులీ కుత్బుల్ ముల్క్ అప్పటి ఖమ్మం పాలకుడైన సితాబ్ ఖాన్ (సీతాపతి రాజు)లను ఓడించి ఖమ్మం కోటను స్వాధీనపరుచుకున్నాడు. అప్పటి నుంచి ఈ దుర్గం కుతుబ్ షాహీల పాలనలోకి వెళ్లింది. 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతంతో పాటు ఇది ఆసఫ్ జాహీల ఆధీనంలోకి పోయింది.

క్రీ.శ.1615లో శ్రీకృష్ణదేవరాయలు.. కులీకుతుబ్ షాను ఓడించి ఖమ్మం దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. ఆంధ్రభోజుడైన ఆయన తన దిగ్విజయ యాత్రలో భాగంగానే దీన్ని జయించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. “ గంభము మెట్టు గ్రక్కున గదల్చి.. రాజపుత్రుడే శ్రీకృష్ణాదేవరాయ విభుడు “ అంటూ ముక్కు తిమ్మన తన ‘ పారిజాతాపహరణం’ ప్రబంధంలో వర్ణించడం గమనార్హం. ఆ తర్వాత గోల్కొండ నవాబు ఇబ్రహీం కుతుబ్ ముల్కీ ఈ రాజ్యాన్ని ఆక్రమించారు.1687 వరకు ఐదుగురు నవాబులు ఖమ్మం గిరిని పాలించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. వారిలో ఆఖరివాడు అబ్దుల్ హసన్ కుతుబ్ షా. 1658-1687 వరకు పాలించాడు. ఈయనను తానీషా అని పిలుస్తారు. ఈయన కాలం లోనే భక్త రామదాసు భద్రాచల నందు శ్రీ రామ చంద్రుని గుడి నిర్మించింది.అటు పిమ్మట1687 ప్రాంతంలో గోల్కొండపై దండెత్తిన ఔరంగజేబు ఈ దుర్గాన్ని వశపరుచుకున్నాడు. 1937లో నిజాం ప్రభుత్వం ఈ ఖిల్లాను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

నరసింహా స్వామి దేవాలయం

ఇది మహా మహర్షి మౌద్గల్య యొక్క తపోభూమి, ఇక్కడ అతను లక్ష్మీ నరసింహ స్వామి కోసం కఠోర తపస్సు చేసాడు మరియు స్వయంగా స్వామి అనుగ్రహించాడు. 16వ శతాబ్దంలో కాకతీయ పాలకులు ఇక్కడ ఆలయాన్ని నిర్మించారు.

చిన్ననాటి మా జ్ఞాపకలు ??

ఆ రోజుల్లో పెళ్ళి అనగానే గుర్తుకొచ్చేవి.. గాంధీచౌక్ దగ్గర్లోని శిరం వారి సత్రం.. ( ప్రస్తతంలేదు),కొత్తబజార్

(ప్రస్తుతం P.S.R.రోడ్డు) లోని అర్వపల్లి వారి సత్రం...(ప్రస్తుతం లేదు), కాలవొడ్డు ఆంజనేయ స్వామిగుడి ( మా ఇంటి దగ్గరలో ఉన్నది) , జూపూడి వారి సత్రం (ప్రస్తుతం లేదు), వర్తకసంఘం...చక్కగా కింద కూర్చోపెట్టి విస్తరాకుల్లో పెళ్లి భోజనాలుండేవి...ఈ వరుసలో పులిహోర ఎవరికి...ఇక్కడ లడ్డూ ఎవరికీ అంటూ..వడ్డన చేసేవారి హడావుడి చెప్పనక్కర్లేదు...

ఇక చదువు విషయానికొస్తే , విశాలమైన ఆటస్థలం, చక్కటి ఉపాధ్యాయులు కల స్కూళ్ళు వుండేవి...గుట్టలబజార్ లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్, పక్కనే ఉన్న మాంట్ ఫోర్ట్ హైస్కూల్...రాధాకృష్ణమూర్తి గారి హాస్పిటల్ దగ్గరి శ్రీ రామకృష్ణ విద్యాలయం,అక్కడే వున్న ఆంధ్రా గర్ల్స్ హైస్కూల్... రిక్కాబజార్ స్కూల్, నయాబజార్ స్కూల్, రాజేంద్రనగర్ స్కూల్, కె.వి.ఎం.స్కూల్...ఇలా ఎన్నో...

డిగ్రీ చదవడానికి సైకిళ్లు వేసుకుని యూనివర్సిటీ కి పోతున్న ఫీల్ తో SSRJ ఆర్ట్స్ / సైన్స్ college ( ప్రస్తుతం కాటన్ మార్కెట్ గా రూపదిద్దుకుంది ),SR&BGNR Govt డిగ్రీ కాలేజీ కి పోవడం,

ఇక సినిమాల విషయానికొస్తే... నాలుగు పాత టాకీసులు, రైల్వేస్టేషన్ దగ్గర, నవాబ్ టాకీస్, తర్వాత శ్రీనివాస మహల్ గా పేరు మార్చుకొని..ఇప్పుడు శ్రీనివాస్ థియేటర్ అయ్యింది...

డాబాల బజార్లోని వెంకటలక్ష్మి టాకీస్ రామాలయం దగ్గరి ప్రభాత్ టాకీస్...అంబే టాకీస్ (ప్రస్తుతం ఈ టాకీస్ లు లేవు)

హిందీ సినిమాలు

హైద్రాబాద్ , బాంబే తో పాటే ఖమ్మం అంబే టాకీస్ లో రిలీజ్ అయ్యేయి...వానాకాలం వస్తే అంబే టాకీస్ ( ప్రస్తుతం లేదు ),లో నీళ్ల వూరేవి.. బక్కెట్లతో తోడి పారబోసేవారు...చక్కగా వుండే సుందర్ డీలక్స్, రాఘవ టాకీస్(ఈ హాలు కూడా లేదు) చాలా శుభ్రంగా వుండే వినోద డీలక్స్...ఆ తర్వాతి కాలంలో వచ్చిన నర్తకి (ప్రస్తుతం లేదు),కిన్నెరసాని( ప్రస్తుతం నడవటంలేదు) భలే వుండేవి... నరసింహస్వామి గుడి దగ్గర రేవతి టాకీస్, వెంకటేశ్వర టాకీస్, పాకబండ బజార్లోని అన్నపూర్ణ థియేటర్ (ప్రస్తుతం ఆదిత్య), జూబ్లీక్లబ్ దగ్గర సత్యం థియేటర్ (ఇప్పుడు సాయిరాం) వుండేవి.. ఆ తర్వాత వచ్చినది, వైరా రోడ్డులోని తిరుమల థియేటర్...

కిరాణాసరుకులు కొనాలంటే గుర్తుకు వచ్చేవి, గుట్టలబజార్ లోని గుంటుపల్లి రాములు గారి కొట్టు,పెద్దగేటు దగ్గర దోసపాటి కాంతయ్య కొట్టు, స్టేషన్ రోడ్డు లో F. M. మూసా కొట్టు వుండేవి...గాంధీ చౌక్ లోనే బూర్లె సాంబయ్య గారి కొట్టు.

హెూటల్ విషయానికి వస్తే గుర్తొచ్చేది

చక్కటి ఇరానీ చాయ్, పుదీనా సమోసా, తందూరి రోటీ అనగానే మయూరి సెంటర్ లోని కాప్రి హెూటల్ గుర్తొచ్చేది...

చక్కటి రవ్వదోశ, మసాలాదోశ, మైసూర్ బోండా కావాలంటే గాంధీచౌక్ లోని మైసూర్ కేఫ్,PSR రోడ్ దగ్గర



నంజప్ప హెూటల్ , స్టేషన్ దగ్గరి ఆనందభవన్ కి వెళ్లాల్సిందే...

అర్ధరాత్రైనా చాయ్ దొరికే చోటు స్టేషన్ దగ్గరి మియాభాయ్ చాయ్ కొట్టు

వేడివేడిచిన్నపునుగులు, నంచుకోవడానికి ఆహా అనిపించే ఉల్లిపాయ పచ్చడికై రావిచెట్టు దగ్గరలోని షావుకారు బండి దగ్గరికి వెళ్లడమే...వేడి వేడి మిరపకాయ బజ్జి, చిట్టిగారె, కట్ మిర్చిలకు మా ఐలయ్య బండి మారు పేరు...వేడి వేడి పెద్ద ఇడ్లీలు కావాలంటే అయ్యగారి హెూటల్ కెళ్లడమే...

ఫోటోలు విషయానికి వస్తే

ఫోటోలు తీయించుకోవాలంటే పెద్ద గేట్ పక్కనే వున్న మా రాఘవరావు గారి, శ్రీనివాస స్టూడియో కి వెళ్లడమే.. స్టేషన్ రోడ్డులో మరియు గాంధీచౌక్ లో మెట్రో స్టూడియో వుండేది.

పుస్తకాలు కొనాలంటే, పెద్ద గేటు పక్కనే వున్న శ్రీనివాస సెకండ్ హ్యాండ్ బుక్స్ కి వెళ్ళేవాళ్ళం..కమాన్ బజార్లోని కారుమూరి వీరనాగు అండ్ సన్స్, ఇప్పటికీ ఉన్న పసుమర్తి రంగారావు గారి కొట్టు, గాంధీచౌక్ లోని రఘు బుక్ డిపో, ట్రంక్ రోడ్ నందు YN Press, పాత కూరగాయల మార్కెట్ లో రఘు బుక్ డిపో...వుండేవి..

సోడా తాగాలనిపిస్తే మా సోడాల అప్పారావుగారు రావాల్సిందే...లేదా భయ్యా కొట్టు కి వెళ్లి తాగేవాళ్ళం...

స్వీట్ తినాలనిపిస్తే గాంధీచౌక్ అప్పారావు కొట్టు, మోహన్ స్వీట్స్ ఉండేవి...మిగతావన్నీ తోపుడు బళ్లే..

(..... బాల్య స్మృతులు)

చిన్ననాటి జ్ఞాపకాలు నిజంగా మధురం.... అవి మళ్లీ మనకు జ్ఞాపకం వచ్చినప్పుడు కలిగే ఆనందం చాలా గొప్పది... బాల్యం అందరికీ ఒక వరం లాంటిది.... ఏ కల్మషాలు లేని...తెలియని వయసు.అందుకే మీతో పంచుకుంటున్నాను)??










## అన్నిమతాల వారు కుల మతాలకతీతంగా మానవత్వం చాటాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

కులమతాలకతీతంగా అన్ని మతాలవారు సమాజ సేవ చేస్తూ మానవత్వం చాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం,షేక్ ఖాసిం,పాత పాల్వంచకు చెందిన షేక్ జానీ మియా,మహమ్మద్ యూసఫ్ బాబా,మహమ్మద్ ఖాదర్ బాబు, షేక్ యాకూబ్ మియా,షేక్ రహీం,హజ్(ఉమ్రా) యాత్రకు సెప్టెంబర్ 17వ తేదీన వెళ్లి అక్టోబర్ 1వ తేదీన యాత్ర విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా కొత్వాల వారిని సన్మానించారు. సోమవారం ఒడ్డుగూడెం లోని ఖాసిం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో వారిని శాలువా,బొకేలతో సన్మానించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం పరోపకారమే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్,కె రామశేషం రాజు(పెద్దరాజు),చింతలచెరువు రమేష్,ఎస్.కె.చాంద్ మియా,అహ్మద్ జానీ,యాకూబ్,అక్బర్,ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్. సతీమణి జన్మదిన. వేడుకలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ సతీమణి మక్తల్ జనసేన పార్టీ మొదటి వీర మహిళ డాక్టర్ బలగం సబితా గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మణికంఠ హాస్పిటల్ సిబ్బంది మరియు జనసేన పార్టీ నాయకుల సహకారంతో స్థానిక పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్న వితరణ కార్యక్రమం జరిగింది డాక్టర్ సబిత మరియు డాక్టర్ మణికంఠ గౌడ్ దంపతులు హాస్పిటల్ ను నడిపిస్తూ జనసేన పార్టీ కోసం పని చేస్తూ మరియు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు ఇకముందు కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది లక్ష్మి భాగ్య రాధిక లలిత కృపా సాగర్ మరియు జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్ భీమేష్ పరశురాం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## శుభవార్త100 శాతం పీఎఫ్ డ్రా చేసుకోవచ్చు!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

అత్యవసర పరిస్థితుల్లో ఉద్యోగుల భవిష్య నిధి (పిఎఫ్)ని పూర్తిగా డ్రా చేసుకునేందుకు ఈపీఎఫ్ వో ( ఈపీఎఫ్ఓ) ఆమోదం తెలిపింది. అర్హత కలిగిన బ్యాలెన్స్లో 100 శాతం వరకు డ్రా చేసుకునేందుకు వీలుగా నిబంధనలను సరళీకృతం చేసింది. ఇది పీఎఫ్ చందాదారులకు పెద్ద ఊరట. ఆర్థిక అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈపీఎఫ్వో ప్రకటించింది

## గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాల

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్...**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వర్. గ్రామం కల్లుగీత వృత్తి చేస్తూ సహజ మరణం పొందిన గీత కార్మికుడి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహకారం అందించే గీతన్న బీమా పథకాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని,అలాంటి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ కుటుంబాల పోషణ కోసం చేస్తున్నారని,ప్రభుత్వాలు ఎన్ని మారిన గీతన్నల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలకు గీత కార్మికుల సంక్షేమాన్ని,వృత్తిని ఆధునికీకరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం వల్ల గౌడ గీత కార్మిక కుటుంబాలు చాలా దుర్భర పరిస్థితిలో ఉన్నాయన్నారు.భవిష్యత్తులో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అమరుల స్ఫూర్తితో చైతన్యమై,ప్రభుత్వాలను మెడలు వంచి మేల్కొనే విధంగా ఉ ద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అందుకు కల్లుగీత కార్మిక సోదరులంతా పెద్ద ఎత్తున కదలాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయిస్తూ నీటి వసతి కల్పించాలని,పెన్షన్ రూ.నాలుగు వేలు ఇవ్వాలని,ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు రవి గౌడ్,వెంకప్ప గౌడ్,సురేందర్ గౌడ్,పూజారినారాయణ గౌడ్,నరసింహా గౌడ్,సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జీ ఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడి గా రామకృష్ణారావు




**నివాస్ న్యూస్ కొత్తగూడెం, అక్టోబర్ 13**

ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్ జిఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గాన్ని రెండు రోజుల పాటు కొత్తగూడెం లో జరిగిన రాష్ట్రస్థాయి సమ్మేళనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐ ఎస్ జి ఎఫ్. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాక్ మిక్కీ ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎస్ జీఎఫ్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా, సింగరేణి రిటైర్డ్ పర్సనల్ మేనేజర్ పచ్చ రామకృష్ణారావు, కార్యదర్శి గా చిట్టి మల్ల బ్రహ్మం చారి, కోశాధికారిగా దాసరి సమ్మయ్య,జాయింట్ సెక్రటరీ గా ఎం. కళ్యాణిలతో కూడిన నూతన కార్యవర్గంతో జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు మ్యాక్ మిక్కీ ప్రమాణ స్వీకారం చేయించారు.

## అర్హులైన గిరిజనులకు వెంటనే ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలి:సిపిఎం, రైతు సంఘం డిమాండ్



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలం ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని హరియా తండా,దుదియా తండా,పెద్ద తండా, ఈ మూడు గ్రామపంచాయతీలకు సంబంధించిన అర్హులైన గిరిజనులకు వెంటనే పోడు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కొబాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం స్థానిక భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోబల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి పోడు భూములకు పట్టాలు మంజురయి, స్థానిక ఆర్డిఓ ఆధీనంలో ఉండి ఉన్నటువంటి హక్కు పత్రాలను తక్షణం రైతులకు అందించాలని, ఎటువంటి అభ్యంతరాలు లేని ఈ భూములకు సంబంధించిన పట్టాలను కావాలని అధికారులు జాప్యం చేస్తూ రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా, ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు బ్యాంకు రుణాలు, రైతు బీమా, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలను కూడా నోచుకోని దయనీస్థితిలో ఈ మూడు పంచాయతీల గిరిజనులు ఉన్నారు. కాబట్టి వెంటనే ఐటిడిఏ పిఓ గారు జోక్యం చేసుకొని గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గిరిజన రైతులను సమీకరించి ఆమరణ నిరాహార దీక్ష కు పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు అజ్మీర శంకర్,అజ్మీర లాల్ సింగ్, బానోతు ఫుల్ సింగ్,గిరిజన సంఘం జిల్లా నాయకులు వాంకుడోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీలో సమాచార హక్కు వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహణ....



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం అక్టోబర్ 13 నాగారం మున్సిపాలిటీలో సమాచార హక్కు వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహణ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి గార్డెన్ ప్రాంగణంలో సోమవారం రోజున సమాచార హక్కు చట్టానికి సంబంధించి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ “సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనం. ప్రభుత్వ కార్యక్రమాలు, పాలనపై ప్రజలకు పూర్తి సమాచారం అందించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తోంది. పారదర్శక పాలనను సాధించేందుకు ప్రతి పౌరుడు ఈ హక్కును వినియోగించుకోవాలి,” అని ఆయన తెలిపారు. అనంతరం అధికారుల మధ్య చర్చా వేదిక ఏర్పాటు చేయగా, ప్రజల్లో సమాచార హక్కు చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పౌరులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. బాబు, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, సి సి ఆర్. నిఖిలేశ్వర్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సమాచార హక్కు చట్టంపై పాంఫ్లెట్లు పంపిణీ చేయడంతో పాటు, హెల్ప్లైన్ నంబర్లు, అప్లికేషన్ ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసిందని కమిషనర్ తెలిపారు...

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి.

**ప్రజలు సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి**





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 13 ప్రజల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని, అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తులకుగాను అర్జీదారులకులకు తగు కారణాలు తెలపాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈరోజు ప్రజావాణిలో 81 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర మమత హేమానాయక్ కుమార్తె (కావేరి) అపర్ణ ఆంగోత్ శశి కుమార్ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుయ పల్లవి రాజు నాయక్, రూపా నాయక్, రాజు నాయక్, బలరాం నాయక్, రాజేష్, రాము, బంధుమిత్రులు.





**భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 13 న్యూస్**

భూపాలపల్లి జిల్లా భావ్ సింగ్ పల్లె లో ఈరోజు అజ్మీర మమత హేమా నాయక్ కుమార్తె అపర్ణ, ఆంగోత్ శశి కుమార్, తో ఎంగేజ్మెంట్ చేయడం జరిగింది. ఎంగేజ్మెంట్ లో హాజరైన ముఖ్య నాయకులు సుభద్ర రూపానాయక్, పోరిక సరోజన బలరాం నాయక్, జాటోత్ చిన్ని రాజు నాయక్, లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, బానోత్ మమత రాజేష్, భగత్ సింగ్, వినోద్ నాయక్,బబ్లు,శ్రీను నాయక్, జరుపుల రామ్, అజ్మీర ఉజా నాయక్ నాజమ్మ, మోతిలాల్, రజిత రాజన్న, మొదలైన వారు ఎంగేజ్మెంట్ లో పాల్గొని అపర్ణ, శశి కుమార్, ఇద్దరినీ ఆశీర్వదించి. శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు బంధుమిత్రులు ఎంగేజ్మెంట్ కు వచ్చిన బంధుమిత్రులు శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న అజ్మీర మమత హేమానాయక్

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానము

**ఝాన్సీ భగవాన్ దాస్ దంపతుల కుమారుడు సుహార్షిత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు**

నివాస్ న్యూస్ కొత్తగూడెం

భగవాన్ దాస్ ,ఝాన్సీ దంపతుల ముద్దుల కుమారుడు సుహార్షిత్... పుట్టినరోజు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బాధ్యులకు అనాధలకు యాచకులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐక్య తల్లిదండ్రుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్,ఏటిఈసి జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ ఆహార పొట్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నదానం కు సహకరించిన సుహార్షిత్, జాగృతి ,ఝాన్సీ భగవాన్ దాస్, లకు అభినందనలు తెలిపారు. ఏదైనా శుభకార్యం నాడు పుట్టినరోజు పెళ్లి రోజు నాడు ఇలాంటి అన్నదానం చేయడం వల్ల.. పదిమందికి ఆకలి తీర్చిన వాళ్లమవుతామని ఆయన అన్నారు.






# శ్రీసిటీలో శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ



**శ్రీసిటీ, అక్టోబర్ 13, 2025: సత్యవేడు**

శ్రీసిటీలో నూతన ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి సోమవారం ఉదయం భూమి పూజ జరిగింది. శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ హాజరయ్యారు. మొదటి దశలో రూ.75 లక్షల పెట్టుబడితో 10 పడకలు, ప్రత్యేక అవుట్‌పేషెంట్ సేవలతో వచ్చే ఉగాది నాటికి ఈ ఆసుపత్రి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని డా. శివ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే కాకుండా, జాతీయ లక్ష్యమైన 'స్వస్థ భారత్' చొరవను ఇది ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు.

ఈ ఆసుపత్రిలో పంచకర్మ, ప్రసూతి తంత్ర (ప్రసూతి %ഠ% స్త్రీసంబంధిత వ్యాధులు), కాయచికిత్స (సాధారణ వైద్యం) వంటి ప్రత్యేక విభాగాలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి డయగ్నస్టిక్ ల్యాబ్, పంచకర్మ %ഠ% క్షారసూత్ర చికిత్స, యోగా మరియు వెల్‌నెస్ సౌకర్యాలు, సంతానోత్పత్తి, రుమటాలజీ, లైఫ్‌స్టైల్ సంబంధిత వ్యాధులు, చర్మ %ഠ% సౌందర్య చికిత్సల విభాగాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా నిరీషా మాట్లాడుతూ, సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని ఆధునిక వైద్య విధానాలతో సమన్వయం చేస్తూ శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి శ్రీసిటీలో సమగ్ర ఆరోగ్య కేంద్రంగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు. శ్రీసిటీ సహజ సిద్ధ అనువైన వాతావరణం దీనికి అత్యంత అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

# మియాపూర్ ప్రైవేట్ హాస్టల్‌లో జరిగిన బానోత్ నగేష్ అనుమానాస్పద మరణంపై జాతీయ ఎస్టీ కమిషన్ చర్య...



सत्यमेव जयते
भारत सरकार / GOVERNMENT OF INDIA
राष्ट्रीय अनुसूचित जनजाति आयोग
NATIONAL COMMISSION FOR SCHEDULED TRIBES
(क्षेत्रीय कार्यालय - Regional Office)
(अधिकार क्षेत्र : ओडिशा, पश्चिम बंगाल, आन्ध्रप्रदेश, तेलंगाना, तमिलनाडु, पुडुचेरी तथा अण्डमान एवं निकोबार द्वीप समूह)
(Jurisdiction : Odisha, West Bengal, Andhra Pradesh, Telangana, Tamilnadu, Puducherry and Andaman & Nicobar Islands)

दूरभाषा / Telephone : 0674-2551616
फैक्स / Fax : 0674-2551818
ई-मेल आई.डि. / e-mail I.D : ro-bbsr@ncst.nic.in

एन/1-297, आई.आर.सी. विलेज, भुवनेश्वर-751015
N/1-297, IRC Village, Bhubaneswar-751015

NOTICE

File No. NCST/ATY-3053/TS/762/2025-RO-BHUV/RU-III Date: 07/10/2025

The Commissioner of Police,
Police Commissionerate,
Cyberabad,
Hyderabad, (Telangana)-500029
Email Id: cp-lbnr-rck@tspolice.gov.in

**Sub: Representation dated 30.09.2025 received from Shri Sabavath Kalyan, Law Student, University of Delhi, regarding suspicious death of Shri Banoth Nagesh in a private Hostel at Miyapur, Hydeabad.**

Whereas a Petition/ complaint/ information has been received by National Commission for Scheduled Tribes from **Shri Sabavath Kalyan dated 30/09/2025** as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338A of the Constitution of India. You are hereby requested to submit the facts and information on the action taken on the said allegations/matters to the undersigned **within 15 day(s)** of receipt of this notice either by post or in person or by any other means of communication.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Court conferred upon it under clause (8) of Article 338A of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

(डॉ.पी.कल्याण रेड्डी/Dr. P. Kalyan Reddy)
निदेशक/Director
Telephone No. : 011-24641640
Email ID : kalyanreddy.p@ncst.nic.in

Copy to:

Shri Sabavath Kalyan,
Law Student, University of Delhi,
Room No. 77 B, Gwyer Hall Hostel, University of Delhi,
New Delhi- 110007
Email: sabavathsaab@gmail.com
Mobile No: 9014322572

*National Commission for Sch. Tribes is a Constitutional Body with powers of a Civil Court under Article 338-A of the Constitution of India*

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన న్యాయ శాస్త్ర విద్యార్థి సభావత్ కళ్యాణ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, మియాపూర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో మరణించిన బానోత్ నగేష్ (ఖమ్మం జిల్లా – యోనెకుంట తండా) కేసుపై జాతీయ ఎస్టి కమిషన్ (NCST) విచారణ ప్రారంభించింది.

ఈ మేరకు, సైబరాబాద్ పోలీసు కమిషనర్‌కు అక్టోబర్ 7, 2025 న నోటీసు జారీచేసి, 15 రోజుల్లోపు కేసు పురోగతి, చర్యల వివరాలు సమర్పించాలని ఆదేశించింది. సమాధానం రాకపోతే, సివిల్ కోర్టు అధికారాలతో సమన్లు జారీ చేసి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని కమిషన్ హెచ్చరించింది.

# ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలి: ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఏఎస్





**నివాస్ న్యూస్ భద్రాచలం**

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఐటీడీఏ గిరిజన దర్బార్ కు ఎంతో నమ్మకముతో వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్జీలు పెట్టుకునే గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు వచ్చిన అర్జీలలో పోడు భూముల పట్టాల ఆన్లైన్ చేయించుట కొరకు, పట్టాలలో పేర్ల మార్పు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనా దారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు,సవర జలవిద్యుత్ పథకము ద్వారా బోరు బావులకు కరెంటు సౌకర్యం కల్పించుట కొరకు,పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఏడిఎంహెచ్ ఓ సైదులు,ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ,హెచ్ ఈ ఓ లింగా నాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, సిబ్బంది జోగారావు,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య నిర్లక్ష్యంపై ఉద్రిక్తత: నిండు ప్రాణం బలి!

## కీసర నితిన్ ఆసుపత్రిలో యువకుడు మృతి – ఆందోళనకారుల దాడిలో ఫర్నిచర్ ధ్వంసం








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర అక్టోబర్ 13 కీసర ప్రాంతంలోని నితిన్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఒక నిండు ప్రాణం బలైందని ఆరోపిస్తూ మృతుడి బంధువులు ఆసుపత్రి వద్ద భారీ ఆందోళన చేపట్టారు. ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు ఆసుపత్రిలోని ఫర్నిచర్, ఏసీలతో పాటు ఇతర పరికరాలను ధ్వంసం చేశారు.

సంఘటన వివరాలు:

యాదాద్రి జిల్లా, వగిడిపల్లి గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ ఆదివారం కీసరలో జరిగిన బొడ్రాయి పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చారు. సాయంత్రం ఆరోగ్యం క్షీణించడంతో స్థానికంగా ఉన్న నితిన్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. అక్కడ వైద్యులు మహేష్‌కు కొన్ని ఇంజెక్షన్లు ఇచ్చి చికిత్స అందించారు.

అయితే, చికిత్స అనంతరం మహేష్ మాట్లాడలేని స్థితికి చేరుకోవడంతో, వెంటనే వేరే ఆసుపత్రికి తరలించాలని డాక్టర్లు బంధువులకు సూచించారు. దీంతో బంధువులు అతన్ని నాగారం



విజయ్ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే మహేష్ మృతి చెందాడు.

బంధువుల ఆగ్రహం:

మహేష్‌కు ఇంజెక్షన్లు ఇచ్చిన తరువాతే అతని పరిస్థితి విషమించి మరణం సంభవించిందని బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే యువకుడు మృతి చెందాడని ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. వారి ఆగ్రహంతో ఆసుపత్రిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకారులు ఆసుపత్రిలోని పరికరాలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతో పరిస్థితి మరింత చేయిదాటింది.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఆందోళన కారణంగా రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

న్యాయం కోసం డిమాండ్:

పోలీసుల జోక్యంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. "డాక్టర్ల నిర్లక్ష్యంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే మహేష్‌కు న్యాయం జరిగిందని భావిస్తాం" అని మృతుడి బంధువులు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మక్తల్: వీధి కుక్కల సమస్యపై ప్రజలు ఆందోళన



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్లో వీధి కుక్కల సంఖ్య పెరిగిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి గల్లీ, వీధిలో కుక్కలు సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. పాదచారులపై దాడులు, రాత్రివేళ గుంపులుగా తిరిగి మొరుగుతున్న ఘటనలు ప్రజల్లో భయాందోళన సృష్టిస్తున్నాయి. పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. వీధి కుక్కలను పట్టుకుని సురక్షిత ప్రదేశాలకు తరలించాలంటున్నారు.

# వేటగాళ్ల ఉచ్చులో పడి మృతి చెందిన జింక



**జనగామ, నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం విశ్వనాధపురంలో ఘటన... వేటగాళ్ల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# బాల బాలికలకు సైక్లింగ్ పోటీలు.



నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.సైకిల్ పోటీలలో పాల్గొను బాల బాలికలు 14 సంవత్సరాలలోపు వారు 2012- 2014 మధ్యన జన్మించి ఉండాలి. 16 సంవత్సరాల లోపు వారు 2010- 2011 మధ్యలో జన్మించి ఉండాలి .18 సంవత్సరాల్లోపు వారు 2008- 2009 మధ్య జన్మించి ఉండాలి. 18 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులు 2007 కు ముందు జన్మించి ఉండాలి.

తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈనెల 19న ఆదివారము ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు 14,16,18, సంవత్సరాల లోపు బాల బాలికలకు(5,10కి.మీ) 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు (10,20 కి.మీ) పోటీలు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డు లో నిర్వహించి, గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసి, ఈనెల 31 నుండి నవంబర్ 2 వరకు రంగారెడ్డి జిల్లాలో జరుగు, రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలకు పంపుతామని, సైక్లింగ్ సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ కోటాలో ఉపయోగపడతాయని, సైకిలింగ్ పోటీలలో పాల్గొను వారు సొంత సైకిల్ తో, హెల్మెట్, బోనఫైడ్, ఆధార్ కార్డ్, క్రీడా దుస్తులు ధరించి, పాస్పోర్ట్ ఫోటోలతో ఉదయం 8 గంటలకు మక్తల్ స్టేడియం గ్రౌండ్లో రిపోర్టు చేయాలని, ఆసక్తిగల సైకిల్ రైడర్స్ ప్రాక్టీస్ చేసుకోవాలని, మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు. అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్ ,బి. గోపాలం, కోశాధికారి పిడి ,బి. రూప తెలిపారు,

# కరూర్ తొక్కిసలాట ఘటన సీబీఐ విచారణకు సుప్రీం ఆదేశం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

దిల్లీ కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తు పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు.

# జిఎస్‌టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట

శృంగవరపుకోట : జిఎస్‌టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట కలగనుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిఎస్‌టి 2.0పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తెలిపారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సతీష్, స్పెషల్ ఆఫీసర్ మురళికృష్ణ, జిఎస్‌టి అధికారి రాము, శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, ప్రధాన కార్యదర్శి జూత్తాడ రామ సత్యం, పార్టీ పట్టణ అధ్యక్షులు నానిగిరి రామనాజీ, బీశెట్టి అరుణ, సర్పంచులు గనివాడ సన్యాసినాయుడు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.గజపతినగరం : సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పిస్తూ గజపతినగరంలో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని ఎంపిడిఒ కళ్యాణి ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో జిఎస్‌టిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల గాంధీ, ఇఒపిఆర్డఇ జనార్దన్‌రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏముంది మంత్రి పొంగిలేటి

ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 13 ములుగు మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. "మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలి. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించాం. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు. ఇక



ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. "నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారు" అని పొంగులేటి అన్నారు. తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# తిరువూరు పరిధిలో జరుగుతున్న గో వదను నిషేధింపలేని-గో సంరక్షణ సంఘాలు

## మామూళ్ల మత్తులో గోవదకు ముసుకు వేస్తున్న కొందరు నాయకులు!

## గోవు వద(హత్య)వద్దు-గోవు పూజ ముద్దు-అంటున్న గో సంరక్షణ సంఘాలు ఏమయ్యాయి?

## ప్రజా పక్ష నేత-మెహర్ బాబా!

### ముక్ ప్రజా గళం CEO మెహర్ బాబా

**తిరువూరు న్యూస్:అక్టోబర్,13**

తిరువూరు పరిధిలో గోవదను నిషేధింపలేని గో సంరక్షణ సంఘాలు. మామూళ్ల మత్తులో గోవధకు ముసుగు వేస్తున్న కొందరు నాయకులు. తిరువూరు పరిసర ప్రాంతాల్లో ముఖ్యముగా తిరువూరు పట్టణ శివారులో గోమాతగా పూజించే ఆవులను కొందరు వధిస్తూ ఆ మాంసమును అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ అదే విధముగా వేరే రాష్ట్రాలకు కూడా ఈ గోమాంసమును టన్నులు లో ఎక్స్పోర్ట్ చేస్తున్న ఈ ముఠా తిరువూరు నియోజవర్గ పరిధిలో ఉన్న కొందరు నాయకులు అండదండలతోనే నడుస్తుందని ఆరోపణలు లేకపోలేదు. తిరువూరు పట్టణంలో ఆదివారం వస్తే గోమాతలగా పూజించే ఆవులను వధిస్తూ ఆ మాంసముతో తిరువూరు పట్టణ శివారులో ఉన్న కొన్ని దమ్ బిర్యాని పాయింట్లలో విక్రయిస్తూ అదే గోమాంసమును గోమాంస ప్రియులకు బిరియాని రూపంలో అమ్మకాలు జరుపుతూ ఉంటే మామూళ్ల మత్తులో పడి చూస్తున్నా కొందరు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా గోమాతలను




పూజించాలి-గోహత్య వద్దు-గోవు పూజ-ముద్దు అంటున్న తిరువూరు గో సంరక్షణ సంఘాలు చోద్యం చూస్తున్నాయా?సమాధానం చెప్పాలంటూ ప్రజాపక్ష నేత మెహర్ బాబా ప్రశ్నించారు. **తిరువూరులో గోవదపై మరో సంచికలో**

# సంక్షేమ హాస్టల్లో ప్రత్యేక దృష్టి సారించాలి తెలంగాణ సీఎం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

హైదరాబాద్‌సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలన్నారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సంక్షేమశాఖలపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు, వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని చెప్పారు. హాప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి ప్రతినెలా గ్రీన్ ఛానెల్‌లో నిధులు అందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.



# మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీతక్క స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## రూ.251 కోట్లతో సమ్మక్క సారలమ్మ మేడారం జాతర అభివృద్ధి పనులు





**ములుగు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

అశేష భక్తుల కొంగుబంగారం వన దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులకు ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగినేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం శ్రీ సమ్మక్క సార్లమ్మల అభివృద్ధి పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. సోమవారం సహచర మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ , జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు మరియు మేడారం ఆస్థాన పూజారులతో కలిసి ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం అభివృద్ధి పనులను పర్యవేక్షించి, పనుల ప్రగతిని సమీక్షించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన సందర్భంగా 101 కోట్ల రూపాయిలు మంజూరు చేయగా వీటిలో 71 కోట్ల రూపాయిలకు టెండర్లు పిలవడం జరిగింది. గతంలో మంజూరైన 150 కోట్ల రూపాయిలతో కలిపి దశలవారీగా శాశ్వత ప్రాతిపదికన ఆలయాభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి ఏడాది మేడారం జాతరకు వచ్చే నిధులు జంపన్న వాగులో వరదలాగ జారిపోకుండా గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాల ప్రాంగణాలను శాశ్వతంగా అభివృద్ధి చేస్తాం, దీనిలో భాగంగా రోడ్ల విస్తరణ, ఇతర నిర్మాణాలు చేపడుతున్నాం. మరో 50 రోజుల్లో ఈ పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఒక క్రమపద్దతిలో సాగేలా కలెక్టర్, ఎస్పీలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఆలయాభివృద్ధికి ఎవరు ఎటువంటి సలహాలు సూచనలు ఇచ్చినా స్వీకరిస్తాం. ఈ పనులను స్థానిక మంత్రిగా సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తారు. గతంలో



ఈ జాతరకు కోటి మందికి పైగా వచ్చారు.. ఈ సారి ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యల కారణంగా ఈ సంఖ్య రెట్టింపు అవుతుందనుకుంటున్నాము అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు అభివృద్ధి పనులు చేస్తున్నాం. సమ్మక్క సారలమ్మల వంటి సీతక్క, సురేఖ, అక్కలతో మేడారం జాతర అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతూనే ఉంటాను. అని అన్నారు

# మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి

**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.

అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ .2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు సాగుతున్నమన్నారు.

పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, నల్లాలు గతం లోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు.



ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీ%శీ%ఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్, రావిక%శీ%టి సతీష్ కుమార్, వీరితోపాటు. కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, నాయకులు పేరవేన లింగయ్య,శ్రీరాంబట్ల శ్రీనివాస్, శ్రీపతి బానయ్య, జనగామ నర్సింగరావు, సేగ్గం రాజేష్, వోడ్నాల శ్రీనివాస్, సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయి గణేష్ అయిలి శ్రీనివాస్, హుసేన్ భీ, ఆరెల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్, ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో, ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండా సురేఖతో మాట్లాడాను-పొంగులేటి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

మా మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు-పొంగులేటి ఇతర కార్యక్రమాలు ఉన్నందున మేడారంపై సమీక్షకు రాలేననిసురేఖ చెప్పారు-పొంగులేటి నాపై ఎవరికీ ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదు కొండా సురేఖ, సీతక్క ఇద్దరూ నాకు అక్కలు-పొంగులేటి

# 14న నా రాజకీయ జీవితంలో అపూర్వ ఘట్టం-చంద్రబాబు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం-చంద్రబాబు ఏపీలో గూగుల్ భారీగా పెట్టుబడులు పెట్టబోతోంది దేశంలో అతిపెద్ద డేటా హబ్‌గా విశాఖ మారబోతోంది విధ్వంసానికి గురైన AP బ్రాండ్‌ను పునర్నిర్మించాం కొందరు పరిశ్రమలకు అడ్డుపడుతున్నారు-చంద్రబాబు పెట్టుబడులు రాకుండా బెదిరించడం ఫ్యాషన్‌గా మారింది పెట్టుబడుల సదస్సుకు మోదీని ఆహ్వానిస్తాం-చంద్రబాబు

# సీఆర్డీయే కార్యాలయం ప్రారంభం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడింది.రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశాం. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నాం... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా

రాజధాని నిర్మించగలరా అని అనుమాన పడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు.

# బైరెడ్డిపల్లి మాజీ ఎంపీపీ కృష్ణవేణి జయ కుమార్‌కు మహిళా శక్తి అవార్డు

బైరెడ్డిపల్లి (చిత్తూరు) : ఇండియన్ కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా తిరుపతి వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో బైరెడ్డిపల్లి మండల మాజీ ఎంపీపీ ఐరాల కఅష్ణవేణి జయకుమార్ "మహిళా శక్తి అవార్డు"ను అందుకున్నారు. రాజకీయ, విద్యా, మహిళా శక్తీకరణ, సేవారంగాల్లో ఆమె నిరంతరంగా అందించిన సేవలను గుర్తిస్తూ, ఫౌండేషన్ ప్రతినిధులు ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, సేవాసంస్థల ప్రతినిధులు హాజరై ఆమెను అభినందించారు. కఅష్ణవేణి జయ కుమార్ గతంలో కూడా సామాజిక సేవలకుగాను గౌరవ డాక్టరేట్ స్వీకరించడం విశేషం. ఆమె సేవా మార్గం గ్రామీణ అభివఅద్ధికి మార్గదర్శకంగా నిలుస్తోంది. మహిళా సాధికారత, విద్యా ప్రోత్సాహం, ఆరోగ్య సంక్షేమ రంగాల్లో ఆమె కఅషి ప్రశంసనీయం. ఈ అవార్డుతో ఆమెకు మరో గౌరవం జతకాగా, బైరెడ్డిపల్లి మండల ప్రజలు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆమెకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ముగింపులో ఆమె మాట్లాడుతూ, "ఈ గౌరవం నాకు బాధ్యతను పెంచింది. నా సేవా పయనంలో ఇది మరింత ప్రోత్సాహం," అని పేర్కొన్నారు.

# ఎంపీపీ స్కూల్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం

తవణంపల్లి తవణంపల్లి 13 మండలం మాధవరం పంచాయతీ ఏం బోయపల్లి గ్రామములో 20 సంవత్సరాలుగా ఎంపియుపి స్కూల్ కి కాంపౌండ్ వాల్ లేకుండా కొద్దిపాటి వర్షం పడిన వర్షపునీరు పాఠశాల భవనంలోకి చేరి విద్యార్థులకు చాలా ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో పలుమార్లు అధికారులకు నాయకులకు విన్నవించిన ఎలాంటి చర్య చేపట్టలేదు ఇప్పుడు క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ నాయుడు కి గ్రామ ప్రజలు అభ్యర్థించగా పాఠశాలను పరిశీలించి మండల అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరికి తెలపగా వారు ఇరువురు కలెక్టర్ సుమిత్ కుమార్ కి తెలపగా స్పందించి వెంటనే పాఠశాల కాంపౌండ్ వాల్ ను నిర్మించమని ఆదేశాలు జారీ చేయడంతో ఈరోజు ఏం బోయపల్లి పియుపి పాఠశాలకు వచ్చి అధికారులు ఎన్నారై జేపీసీ కింద సుమారు 3,000,00 రూ వ్యయంతో నిర్మించడానికి సన్నాహాలు ప్రారంభించారు

## ఐసీసీ చైర్మన్ జైసా తో కలిసి విద్య ఐక్య శాఖ ల మంత్రి లోకేష్




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పేరుతో 'ఏ-గ్యాలరీ స్టాండ్'తో పాటు మరో క్రికెటర్ రావి కల్పన పేరుతో 'మూడో నెంబర్ గేట్' ను ఐసీసీ ఛైర్మన్ జై షా తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీసీఐ అధ్యక్షులు మిథున్ మన్హాస్, ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ పాల్గొన్నారు. అనంతరం భారత్- ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచ కప్ మ్యాచ్ చూశారు.

## నకిలీ మద్యం కేసులో సిట్ ఏర్పాటు చేసిన ఏపీ సర్కార్




**ఏలూరు నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో సిట్ సభ్యులుగా రాహుల్‌దేవ్, మల్లికా గార్గ్, చక్రవర్తి సిట్ సభ్యుడిగా ఎక్సైజ్‌శాఖ నుంచి ఒకరి నియామకం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రధాని మోదీకి ఆహ్వానం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

రేపు ఈజిప్టులోని షర్మ్-ఎల్-షేక్ లో జరిగే గాజా శాంతి ఒప్పందానికి హాజరుకావాలని మోదీని ఆహ్వానించిన ట్రంప్ ట్రంప్ తో పాటు ప్రధాని మోదీని ఆహ్వానించిన ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి అయితే ఈ ఆహ్వానాలపై ఎటువంటి అధికారిక ప్రకటన ఇవ్వని కేంద్ర ప్రభుత్వం.

## బందీల విడుదలపై మోదీ హర్షం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం బందీలుగా ఉన్న వారందరూ విడుదల కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. వారి విడుదల ఆ కుటుంబాల ధైర్యానికి, %ఖూ% అధ్యక్షుడు ట్రంప్ తిరుగులేని శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి నిదర్శనమని మోదీ పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న నిజాయితీ ప్రయత్నాలకు భారతదేశం మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారుది

## పల్నాడు జిల్లాకు ప్రాధాన్యం

గుంటూరు జిల్లా ప్రతినిధి : డిఎస్‌సి ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులు సోమవారం తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరారు. వీరితో పాఠశాలలన్నీ కళకళలాడాయి. ప్రధానంగా పల్నాడు జిల్లాలో ఎక్కువ మందికి పోస్టింగ్‌లు ఇవ్వడంతో పల్నాడు జిల్లాలోని ఎక్కువ పాఠశాలలు నిండుదనంతో కనిపించాయి. దీంతో ఉపాధ్యాయుల కొరత కొంత మేరకు తీరింది. ఎక్కువ ఖాళీలు ఉన్న వెల్దుర్తి, బొల్లాపల్లి, దుర్గి, గురజాల, పిడుగురాళ్ల, పెదకూరపాడు, క్రోసూరు, అచ్చంపేట, వినుకొండ, శావల్యాపురం, ఈపూరు తదితర మండలాలకు అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇచ్చినట్టు అధికార వర్గాలు తెలిపాయి. పట్టణ ప్రాంతాలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఖాళీల భర్తీకి తక్కువ ప్రాధాన్యమిచ్చి వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా వారం రోజుల పాటు శిక్షణ పొంది, పోస్టింగ్‌ల కోసం రెండు రోజుల క్రితం కౌన్సెలింగ్ ద్వారా ఆప్షన్‌లు ఇచ్చారు. అనంతరం ఆన్‌లైన్‌లో పోస్టింగ్ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## విశాఖలో సిఫి ఏఐ డేటా సెంటర్ కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన.



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్?కు మంత్రి లోకేష్ శంకుస్థాపన.. విశాఖలో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టనున్న సిఫి సంస్థ.వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్న సిఫి సంస్థ.. మెటా సంస్థ తరపున పనులు చేపట్టిన సిఫి కంపెనీ..

## ప్రపంచవ్యాప్తంగా రూ.315 కోట్లు వసూలు చేసిన పవన్ కల్యాణ్ 'ఓజీ'



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదలైన 17 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.315 కోట్లు వసూలు చేసినట్లు నివేదికలు తెలిపాయి. సుజీత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో పవన్ గ్యాంగ్స్టర్గా కనిపించారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్గా నటించారు. సెప్టెంబర్ 25న విడుదలైన ఓజీ, ఈ ఏడాదిలో ఇప్పటివరకూ అత్యధిక వసూళ్లు (గ్రాస్) సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది

## ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్




**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

కాసేపట్లో ప్రధాని మోదీతో చంద్రబాబు, లోకేష్ భేటీ ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన, రాజధాని, పోలవరం సహా.. అభివృద్ధి పనులను ప్రధానికి వివరించనున్న చంద్రబాబు ఏపీలో జరిగే కార్యక్రమాలకు ఆహ్వానించనున్న సీఎం రేపు గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో.. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుపై ఒప్పందం రూ.84 వేల కోట్లతో విశాఖలో డేటా సెంటర్

## ఏపీలో పెరిగిన 300 ఎంబీబీఎస్ సీట్లు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

దేశంలో ఈ ఏడాది కొత్తగా 9,075 సీట్లు. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలకు ఇప్పటికే 50 అదనపు సీట్లు. నంద్యాలలోని శాంతి రామ్ వైద్య కళాశాలకు అదనంగా 100 సీట్లు. తిరుపతిలో అన్నా గౌరీ కళాశాలకు 150 సీట్లు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులిచ్చింది.

## ఇవాళ రాజధాని అమరావతిలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం కాను సి ఆర్ డి ఏ.నూతన భవనం




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

- ఉదయం 9.54 గంటలకు ప్రారంభించనున్న సీఎం
- 3.07 లక్షల చ. అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం
- 257 కోట్ల ఖర్చుతో జీప్లస్ 7గా నిర్మాణం
- మొత్తం 4.32 ఎకరాల విస్తీర్ణంలో నూతన భవన నిర్మాణం
- 300 వాహనాల వరకు పార్కింగ్
- భవనం ముందు భాగంలో అమరావతి సింబల్ - ఆకారం వచ్చేలా డిజైన్
- 100 అడుగుల ఎత్తైన జాతీయ జెండా ఐరన్
- గడిచిన 8 నెలలుగా నిర్విరామంగా సాగిన నిర్మాణ పనులు
- ప్రతి రోజూ 500 మందికిపైగా కార్మికులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నిరాటంకంగా పని చేసి భవనం పూర్తి
- ఇకపై అమరావతి నుంచే కార్యకలాపాలు
- ఈ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్
- 1వ అంతస్తులో కాన్ఫరెన్స్ హాల్స్
- 2,3,5వ అంతస్తుల్లో సి ఆర్ డి ఏ కార్యాలయాలు
- 4వ అంతస్తులో మున్సిపల్ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం
- 6వ అంతస్తులో ఏ డి సి ఎల్ కార్యాలయం
- 7వ అంతస్తులో మున్సిపల్ శాఖ మంత్రి కార్యాలయం. ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయం.

## నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు బయటపెట్టిన నిందితుడు జనార్దన్‌రావు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారు చేశాం. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేశాం. ఏప్రిల్‌లో జోగి రమేష్ ఫోన్‌చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలన్నారు. మళ్లీ నకిలీ మద్యం చేయాలని జోగి రమేష్ చెప్పారు.. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నా. జోగి రమేష్ ఆదేశాలతో తంబళ్లపల్లెలో

తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లె అయితే చంద్రబాబుపై బురదజల్లొచ్చని జోగి రమేష్ చెప్పారు : నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్ధన్‌రావు

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గుర్తుపై మజిలీస్ అభ్యర్థి పోటీ రామచంద్ర రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ( ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. " కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నాం. ఇవాళ రాత్రి లేదా రేపు అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది" అని ఆయన తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే కల్తీ మద్యం. టిడిపి నాయకులు ఆరోపణ

కార్వేటినగరం వైసిపి ప్రభుత్వం లోనే కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు కోల్పోయారని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల యాదవ్ అన్నారు. సోమవారం ఎక్సైజ్ కార్యాలయం ఆవరణ అయన మాట్లాడుతూ 20 19-2024 వరకు వైసీపీ ప్రభుత్వమే కల్తీ మద్యనే అమ్మి ఎన్నో పేద కుటుంబాలు గాలిలో కలిసిపోయయాని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రావెల్లో అవినీతి మద్యములోనూ కల్తి జరిగిందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలన్నారు. కల్తీ మద్యం తయారుచేసింది వైసిపి వారిని సీఐ కి వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.

## 24 గంటల్లో రైతులకు బిల్లులు చెల్లించాం: మంత్రి నాదెండ్ల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1600 కోట్లకుపైగా బకాయిలు క్లియర్ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం కొనుగోలులో గతంలో కొందరు మిల్లర్లకే లాభం చేకూరిందని విమర్శించారు. ఇప్పుడు రైతులు నచ్చిన దగ్గర అమ్ముకోవచ్చని, కొనుగోలు చేసిన ధాన్యానికి 90 శాతం బిల్లులు 24 గంటల్లో చెల్లించామని చెప్పారు. తడిచిన ధాన్యం పేరుతో తక్కువ చెల్లిస్తే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడాది ఉచితంగా టార్పాలిన్స్ పంపిణీ చేస్తామన్నారు

## భారీగా గంజాయి పట్టివేత.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం ఈరోజు ధన్వంతరి కాలేజ్ పక్కన అన్నపూర్ణ బేకరీ దగ్గర కంటైనర్లో సుమారు రెండు నుండి మూడు క్వింటాల గంజాయి పట్టుబడటం జరిగింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలుఎంపిక ఇలా!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

ఇండియన్ ఆర్మీ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్(బిజీ ఈ ఎం ఈ)69 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హతగల అభ్యర్థులు నవంబర్ 15వరకు అప్లై చేసుకోవచ్చు. జూనియర్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్, స్టెనోగ్రాఫర్, ఎల్ డి సి, ఎం టి ఎస్. దోబీ పోస్టులు ఉన్నాయి. పోస్టును బట్టి టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణత సాధించి ఉండాలి. మరింత సమాచారం కోసం ఈ లింక్ క్లిక్ చేయండి

## కలెక్టరేట్‌లో కామాంధుడు



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా సిబ్బందిపై అత్యాచారయత్నం కామాంధుడి బారి నుంచి తప్పించుకుని అధికారులకు ఫిర్యాదు సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు లైంగిక వేధింపులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు కలెక్టరేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ కొన్నేళ్లుగా కార్యాలయంలో పని చేసే మహిళా సిబ్బందిపై ఇర్ఫాన్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు

## కాంగ్రెస్ నేతలు ఒకే ఇంట్లో 43 దొంగ ఓట్లు చేర్చారు కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

హైదరాబాద్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధి రహమత్‌నగర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. "సీఎం రేవంత్‌రెడ్డి అసభ్యంగా మాట్లాడుతున్నారు. పేగులు మెడలో వేసుకుంటా అని తరచూ అంటున్నారు. ఇలాంటి దివాలాకోరు సీఎంను ఎక్కడా చూడలేదు. గతంలో కాంగ్రెస్ తరఫున జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్ పోటీ చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఇస్తామని ఆయన్ను పక్కన పెట్టారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్లు పంచ్ కొడితే ఆ దెబ్బ కాంగ్రెస్ హైకమాండ్‌కు తగలాలి. కారు కావాలా.. బుల్డోజర్ కావాలా అనేది ఇక్కడి ఓటర్లే తేల్చుకోవాలి. కాంగ్రెస్ నేతలు ఒకే ఇంట్లో 43 దొంగ ఓట్లు చేర్చారు. అలాంటివి ఎదుర్కోవడంపై పార్టీ పరంగా దృష్టి సారించాం"అని కేటీఆర్ అన్నారు.

## జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ను ఓడిస్తేనే ఆరు గ్యారెంటీలు అవుతాయి హరీష్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

హైదరాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. "జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## విధుల పట్ల ఉపాధ్యాయుని నిర్లక్ష్యం!




**కొమురం భీం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తుంటే కొందరు ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాన్ని తుంగలో తొక్కు తున్నట్లు విద్యార్థి సం ఘాలు ఆరోపిస్తున్నాయి... అందుకు నిదర్శనంగా ఈరోజు ఆసిఫాబాద్ మండలంలోని బనార్ గొంది, గిరిజన ప్రాథమిక పాఠశాల ఉ10 గంటల గడుస్తున్న పాఠశాల తెరుచుకోక పోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యా ర్థులు ఉపాధ్యాయుల రాక కోసం ఎదురు చూస్తూ పాఠశాల ఆరుబయట కూర్చోవడం చూసి పలు విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉ పాధ్యాయుల పై చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కార్తీక్ కోరారు.

## కల్తీ మద్యం అరికట్టాలని వైసిపి నిరసన

గజపతినగరం : కల్తీ మద్యాన్ని అరికట్టాలని వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యాన గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా నిరసన తెలిపారు. అనంతరం గజపతినగరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.జనార్దన్‌రావుకు కల్తీ మద్యం, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బొబ్బిలి : కల్తీ మద్యాన్ని నియంత్రించాలని ఎక్సైజ్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ సిఐ పి.చిన్నంనాయుడుకు వినతిపత్రం అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి ఇక లేరు!.

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (85) ఈరోజు ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన సోమవారం ఉదయం 5:30 గంటలకు హైదర్ గూడలోని అపోలో ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. నేడు మధ్యాహ్నం మూడు గంటలకు మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించను న్నారు.చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేగా సుపరి చితులైన కొండా లక్ష్మారెడ్డి, న్యూస్ అండ్ సర్వీసెస్ సిండికేట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా సేవలందించారు. కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన ను కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రిలో చేర్చగా, చికిత్స ఫలించక మరణించారు. జర్నలిజంపై ఆయనకున్న మక్కువతో 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్ ను స్థాపించారు. జర్నలిస్ట్ హక్కుల కోసం కృషి చేసిన ఆయన జూబ్లీ హిల్స్ జర్నలిస్ట్ కోఆప రేటివ్ హౌసింగ్



సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షు డిగా కూడా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి మనవడైన కొండా లక్ష్మారెడ్డి రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏపీసీసీ,ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి ఛైర్మన్‌గా పలు కీలక పదవులను నిర్వహించారు.

## టార్గెట్ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి రంగం సిద్ధం




**హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ మేరకు నేడు ఉదయం 10 గంటలకు రహమత్ నగర్‌లోని %ఖ్రా=% గ్రౌండ్స్ వద్ద విస్తృత స్థాయి సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సమావేశానికి సుమారు ఐదువేల మంది కేడర్ హాజరుకానున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఇతర ప్రముఖ నేతలు ఈ సభలో పాల్గొనున్నారు.

ఉప ఎన్నికలపై దిశానిర్దేశం

ఈ సమావేశం ద్వారా బీఆర్ఎస్ శ్రేణులకు ఉప ఎన్నికల ప్రచార వ్యూహంపై స్పష్టత ఇవ్వనున్నారు. పాదయాత్రలు, ర్యాలీలు,సభలు, డోర్ టు డోర్ ప్రచారాలపై పార్టీ నాయకత్వం కేడర్‌కు దిశానిర్దేశం చేయనుంది.

లసిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలనే లక్ష్యం

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే ఉన్న సిట్టింగ్ సీటును కాపాడుకోవడమే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యం. ఈ ఉప ఎన్నిక ద్వారాపార్టీ బలంగా ఉందన్న సంకేతాన్ని ప్రజలకు ఇచ్చేందుకు పార్టీ పూర్తిస్థాయిలో ప్రణాళికలు రచిస్తోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ఈనెల 15వ తేదీన అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. ఆమెను పోటీకిదింపి విజయంసాధించాలనిబీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకుంది.జూబ్లీహిల్స్‌నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకత్వం ఇంకా ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్తుందో చూడాలి.

## జూబ్లీహిల్స్ బై పోల్‌కు ఇవాళే (అక్టోబర్ 13) నోటిఫికేషన్.. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల స్వీకరణ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 13**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బై ఎలక్షన్ కోసం ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. ఈ నెల 21 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది.బి

ఈ వ్యవధిలో ప్రభుత్వ సెలవు దినాలు మినహా అన్ని రోజుల్లో అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్ పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీస్‌లో సమర్పించవచ్చు.

ఎన్నికల అధికారులు నామినేషన్ల ప్రక్రియ సక్రమంగా జరిగేలా అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు అందుబాటులో ఉన్న నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. ఈ నెల 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది.

24వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. అదేరోజు సాయంత్రం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. ఉప ఎన్నిక నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో కౌంటింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు రిజల్ట్ ప్రకటించనున్నారు.

డిజిటల్ నామినేషన్..

ఎన్నికల సంఘం ఎన్ కోర్ పోర్టల్ ద్వారా డిజిటల్ నామినేషన్ సమర్పణకు అవకాశం కల్పించింది. అభ్యర్థులు %ట్ట్రజూం:/ /వఅషీతీవ.వషఱ.స్త్రశీఙ.ఱఅ% ద్వారా నామినేషన్ ఫారం ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. అయితే, క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రింటెడ్ హార్డ్ కాపీ తప్పనిసరిగా సమర్పించాలి.

ఆన్‌లైన్ డిపాజిట్ బ్యాంక్/ట్రెజరీలో క్రెడిట్ అయి ఉండకపోతే మాన్యువల్ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు రిటర్నింగ్ ఆఫీసర్‌ను సంప్రదించాలి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో ఈ ఉప ఎన్నిక నిర్వహించాల్సి వచ్చింది.

జూబ్లీహిల్స్ బై పోల్ అబ్జర్వర్?గా సంజీవ్ కుమార్ లాల్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బై పోల్ వ్యయ పరిశీలకుడిగా కేంద్ర ఎన్నికల సంఘం 2014వ బ్యాచ్?కి చెందిన ఐఆర్ఎస్ అధికారి సంజీవ్ కుమార్ లాల్?ను ఆదివారం నియమించింది. ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించడంతో పాటు అన్ని కార్యకలాపాలను ఆయన సమీక్షించనున్నారు. డబ్బు ప్రలోభాలు, అభ్యర్థుల ఖర్చులపై సంజీవ్ కుమార్ లాల్ దృష్టి పెట్టనున్నారు.